# బాలికల చదువును ప్రోత్సహించాలి

## వెదురు సైకిళ్లపై ముంబై యువతి, యువకుడి యాత్ర



సైకిల్ రైడర్లు సుమిత్, ప్రిసిలియా

**బా**లికలను చదువుకునేందుకు ప్రోత్సహించాలని పిలుపునిస్తూ ముంబైకి చెందిన సుమిత్ పరంజి(26), ప్రిసిలియా మదన్(22) సైకిల్ యాత్ర చేపట్టారు. జులై 14న కన్యాకుమారిలో ప్రారంభమైన యాత్ర మంగళవారం నగరానికి చేరుకుంది. యాత్ర పూర్తికి 65 రోజులు పట్టే అవకాశం ఉందని వీరికి సహాయకుడిగా ఉన్న గోద్రెజ్ సంస్థలకు చెందిన లాకిమ్ మోటర్స్ గ్రూప్ మార్కెటింగ్ మేనేజర్ ఆకాష్ ఉజ్వానే తెలిపారు. వెదురుతో రూపొందించిన సైకిళ్లను గోద్రెజ్ సంస్థ ఈ యాత్రకు ప్రత్యేకంగా రూపొందించింది. రోజుకు సుమారు 80 కిలోమీటర్లు ప్రయాణిస్తున్నామన్నారు. బాలికలను చదువులో ప్రోత్సహించాలని కోరుకుంటున్నట్లు సైకిల్ రైడర్లు సుమిత్ పరంజి, ప్రిసిలియా మదన్ తెలిపారు. -న్యూస్‌టుడే-బన్సీలాల్‌పేట